వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనకు పదును

- నేడు, రేపు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన
- హాజరు కానున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి సురేఖ, ఎమెల్యే రోహిత్‌రావు, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి


వైజ్ఞానిక ప్రదర్శన వేదిక వెస్లీ ఉన్నత పాఠశాల

మెదక్, మున్సిపాలిటీ, నవంబర్ 28: బాలల్లో సహజ సిద్ధమైన, సృజనాత్మకత, ఆసక్తి, వినూత్న, అన్వేషణ, ఆలోచనను ప్రోత్సహించడంతో పాటు సైన్స్‌పై విద్యార్థుల్లో ఆసక్తిని పెంచి, వారిని శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సైన్స్, గణితం, పర్యావరణంపై ఈ వైజ్ఞానిక ప్రదర్శన వేదిక కానున్నది. సృజనాత్మకతను పెంపొందించేందుకు పాఠ్యాంశంలోని అంశాలే కాకుండా కొత్త అంశాలతో ప్రయోగాలు చేసేందుకు సన్నద్ధం చేస్తున్నారు. ఈ వేదిక నవ్యావిష్కరణాలకు నాంది పలికేందుకు దోహదపడనున్నది. ఈనెల 29, 30 తేదీల్లో జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

సుమారు 400 ప్రదర్శనలు

సుమారు 400 ప్రదర్శనలు ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే 350 మందికి పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇన్స్‌ఫెయిర్‌కు సంబంధించిన మరో 36 మంది విద్యార్థులు వారి ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు.

చెకుముకి పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానం

ప్రథమ బహుమతిని అందుకున్న విద్యార్థులు

రామాయంపేట, నవంబర్ 28: రామాయంపేటలోని వివేకానంద విద్యార్థులు ఆర్.విష్ణు, సిరివదన, సారిక జిల్లా స్థాయిలో చెకుముకి పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. డీఈవో రాధాకిషన్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన బిషప్

దుకాణ సముదాయాన్ని ప్రారంభిస్తున్న బిషప్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 28: చర్చి ప్రాంగణంలో నిర్మించిన దుకాణ సముదాయాన్ని చర్చి ఇన్‌చార్జి బిషప్ రుబెన్‌మార్క్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య, చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, గెలెన్ చిత్త రంజన్‌దాస్, సంశాన్ సందీప్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు బ్యాంకు రుణాలు చెల్లించాలి

మహిళా సంఘాలతో డీసీసీబీ మేనేజర్

రామాయంపేట, నవంబర్ 28: మహిళా సంఘాలు బ్యాంకులో తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని డీసీసీబీ మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. రుణాలు సకాలంలో చెల్లించడం లేదని, వెంటనే చెల్లించి రీషెడ్యూల్ చేసుకోవాలన్నారు. రుణాలను సకాంలో చెల్లిస్తే ప్రభుత్వం వడ్డీతో పాటు కొంతమేర వీఎల్ఆర్ తగ్గిస్తుందన్నారు. సమావేశంలో ఏపీఎం రాములు, ఎఫ్ఎల్‌సీ మహేందర్ ఉన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

శిబిరంలో మాత్రలు అందజేస్తున్న ప్రశాంత్

రామాయంపేట, నవంబర్ 28: రాయిలాపూర్‌లో సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మల్లారెడ్డి దవాఖాన వైద్యులతో కలిసి గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరంలో ముక్కు, చెవి, గొంతు, బీపీ, షుగర్ తదితర వ్యాధులకు ఉచితంగా చికిత్సలు అందించారు. శిబిరంలో 200 మందికి పైగా చికిత్సలు చేయించుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST

★I, PAMENA NAVEEN KUMAR, S/o. P.Chandraiah, H.No. 6-74, Tellapur, Sangareddy Dist.-502 032 have Lost My Original SSC Memo No. 1916108367 while travelling. If found, Ph: 9121800203.
NT-339337

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యువత పాత్ర కీలకం

మెదక్ అర్బన్, నవంబర్ 28: సమాజంలో యువత పాత్ర కీలకమని, మహిళల చైతన్యంతో దేశ అభివృద్ధి సాధ్యమని మెదక్ టౌన్ సీఐ నాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో మహిళల రక్షణ, సైన్స్, మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

నర్సాపూర్ వసతి గృహంలో పరిసరాలను పరిశీలిస్తున్న డీఆర్డీవో శ్రీనివాస్‌రావు

కౌడిపల్లి గురుకుల పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో యాదయ్య

చిలిపిచెడ్: చిట్కుల్ కెజీబీవీ పాఠశాలను పరిశీలిసున్న తహసీల్దార్ ముసాదిక్

నర్సాపూర్, నవంబర్ 28: హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డీఆర్డీవో శ్రీనివాస్‌రావు సిబ్బందికి సూచించారు. గురువారం నర్సాపూర్‌లోని ప్రభుత్వ వసతి గృహాలను ఎంపీడీవో మధులత, ఎంఈవో తారాసింగ్‌తో కలిసి డీఆర్డీవో సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. డీఆర్డీవో, ఎంపీడీవో, ఎంఈవో, సివిల్ సప్లై అధికారులతో ఫుడ్ సేఫ్టీ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. నర్సాపూర్‌లోని సుమారు 10 వసతి గృహాలను సందర్శించి పరిసరాలను, భోజనాన్ని పరిశీలించారు. వీరితో పాటు ఏపీఎం గౌరీశంకర్, అధికారులు, వార్డెన్లు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి: డీఎల్‌పీవో

కౌడిపల్లి, నవంబర్ 28: పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నర్సాపూర్ ఇన్‌చార్జ్ డీఎల్‌పీవో యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలను మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో పుణ్య దాస్, ఎంఈవో బాలరాజు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశం ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

చిలిపిచెడ్, నవంబర్ 28: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ ముసాధిక్ అన్నారు. చిట్కుల్‌లోని కేజీబీవీలో మధ్యాహ్న భోజనం, వంట గదిని పరిశీలించారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

రామాయంపేట, నవంబర్ 28: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. కోనాపూర్, డి.ధర్మారం, మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు.

శుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

చిన్నశంకరంపేట, నవంబర్ 28: విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తహసీల్దార్ మన్నన్ సూచించారు. రామాయపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి సూచనలు చేశారు. పిల్లలకు రుచికరమైన భోజనాన్ని పెట్టాలని, వంటశాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంబాజిపేట, చిన్నశంకరంపేట, కుర్మపల్లిలోని పాఠశాలల వంట గదులను ఎంపీడీవో దామోదర్ పరిశీలించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రోగ నిరోధక శక్తి పెరగాలంటే విద్యార్థులు పోషక పదార్థాలున్న ఆహారాన్ని అందించాలని మండల వైద్యాధికారి సాయిసింధు తెలిపారు. చిన్నశంకరంపేటలోని కేజీబీవీలో 155 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు. రక్తహీనత, చర్మ సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించి, మందు లు అందజేశారు. పాఠశాలలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు హరీశ, సీహెచ్‌వో యాదగిరిరావు, పర్యవేక్షకురాలు బుజ్జి, హెచ్ఎం గీతా, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయ గుడి సంప్రోక్షణకు ఎమ్మెల్యే హాజరు

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 28: మండలంలోని గౌతోజి గూడ ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణం సందర్భంగా సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో శివ్వంపేట తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ చంద్రాగౌడ్, శివ్వంపేట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకా మార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు ఎమ్మెల్యే హాజరు

కొల్చారం, నవంబర్ 28: మండలంలోని బీఆర్ఎస్ వెంకటాపూర్ అధ్యక్షుడు కన్నెబోయిన మహేశ్ వివాహం గురువారం సంగాయిపేటలోని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే

రామాయంపేటలో నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

రామాయంపేట, నవంబర్ 28: పూలే ఆశయాలను నెరవేర్చాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పలు సంఘాల నాయకులు తెలిపారు. గురువారం రామాయంపేటలోని మెదక్ చౌరస్తాలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని కొనియడారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిజాంపేటలో..

నిజాంపేట, నవంబర్ 28: నిజాంపేటలోని నూతన బస్టాండ్ వద్ద జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు మారుతి, నసీరోద్దీన్, శ్రీకాంత్, భూమగౌడ్, రమేశ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

శాస్త్రీయ ఆలోచనలు ఆలవాటు చేసుకోవాలి

విజేతలకు మెమొంటో, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 28: శాస్త్రీయ ఆలోచనలు విద్యార్థి దశ నుంచే ఆలవాటు చేసుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గురువారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన టాలెంట్ టెస్ట్‌కు సంబంధించి ప్రశ్నా పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని మూఢ నమ్మకాలపై విజ్ఞాన వేదికలు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాదన్నారు. మూఢ నమ్మకాలు తొలిగించడానికి ఈ వేదిక ఎంతో కృషి చేస్తున్నాదని కొనియాడారు. అంతకుముందు ఫారెస్ట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మమత, జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, జేవీవీ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు తదితరులు మాట్లాడారు. ఈ టెస్ట్‌లో జిల్లాలోని 16 మండలాల నుంచి 130 మంది విద్యార్థులు, 25 మంది గైడ్ టీచర్లు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల తెలుగు, ఇంగ్లిష్ మీడియాల నుంచి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను డిసెంబర్ 14, 15, 16వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. విజేతలకు డీఈవో రాధాకిషన్ బహుమతులు అందజేశారు. జేవీవీ బాధ్యుడు అశోక్‌కుమార్, కామేశ్, కిరణ్, చంద్రశేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి యువకుడు మృతి

మధు (ఫైల్)

కౌడిపల్లి , నవంబర్ 28: చికిత్స పొందు తూ, పరిస్థితి విషమించి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని సలబత్పూర్ గ్రామంలో గురువారం జరిగింది. ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చాకలి మధు (18) ఈనెల 22న తన మోటార్ సైకిల్‌పై గ్రామం నుంచి కౌడిపల్లికి వెళ్తున్న క్రమంలో కౌడిపల్లి గ్రామ శివారులోకి రాగానే మధుకు ఫిట్స్ వచ్చింది. దీంతో బైక్‌పై నుంచి కింద పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు కు టుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన అతడి ని 108లో నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తండ్రి దుర్గ య్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అభ్యాసన దీపికతో గణిత సాధన చేయాలి

కొత్తపల్లి పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

కలెక్టర్ రాహుల్‌రాజ్

పాపన్నపేట, నవంబర్ 28: రోజూ విద్యార్థులు అభ్యాసన సమయంలో గణిత సాధన చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాల, బాలుర వసతి గృహం, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం వంటగదిని పరిశీలించి మెనూకు సరిపడా సరుకులు ఉన్నాయ లేదా అని నిర్వాకులను అడిగి తెలుసుకున్నారు. ఉన్న త పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులకు గణి తం, భౌతిక శాస్త్రంలో ప్రశ్నలు అడిగారు. వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. రోజూ బడికి రావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.

దీక్షా దివస్‌కు భారీగా తరలిరావాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్

కౌడిపల్లి , నవంబర్ 28 : నేడు మెదక్‌లో నిర్వహించే దీక్ష దివస్‌కు మండలం నుంచి కార్యకర్తలు భారీగా తరలివెళ్లి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్ అన్నారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావం కోసం కేసీఆర్ ఆమరణ నిరాహరణ దీక్ష చేపట్టిన రోజున మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు .

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

శివ్వంపేట, నవంబర్ 28: మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు. గురువారం దొంతి ప్రధాన రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. పట్టుబడ్డన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

జాతీయలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

శివ్వంపేట, నవంబర్ 28 : డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మధుకర్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. చిన్న చిన్న తగాదాలతో పలు కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి సమయాన్ని వృథా చేసుకోవద్దని, కక్షిదారుల మధ్య రాజీ కుదుర్చుకునేందుకు ఇది మంచి అవకాశమని, లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రామాయంపేట అభివృద్ధికి నిధులు

రామాయపేట, నవంబర్ 28: మండల అభివృద్ధికి రూ.90 లక్షల నిధులను ఎమ్మెల్యే రోహిత్‌రావు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రాయిలపూర్, ప్రగతి ధర్మారం, కాట్రియాల, ఝాన్సీలింగాపూర్‌లో సీసీ రోడ్డుకు రూ.15 లక్షల చొప్పున, ఝాన్సీలింగాపూర్‌లోని బీసీ కాలనీలోని అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.8లక్షలు, జేంలతండా పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు, దామరచెర్వు అంగన్‌వాడీలో టాయిలెట్ల నిర్మాణానికి రూ.2 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలి

బెజ్జంకి, నవంబర్ 28: మండలంలోని తిమ్మాయ్యపల్లి, నర్సింహులపల్లి గ్రామాల్లో నిర్మించే ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని రద్దు చేయాలని స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఇథనాల్ పరిశ్రమ కాలుష్యంతో చట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా మారుతుందన్నారు. పరిశ్రమల రద్దు కోసం స్వేరోస్ ఉద్యమిస్తుందని ఆయన తెలిపారు.

హక్కులను తెలుసుకోవాలి

సిద్దిపేట టౌన్, నవంబర్ 28 : సమాజంలో సెక్స్ వర్కర్లు తమ హక్కులు తెలుసుకోవాలని జడ్జి స్వాతిరెడ్డి సూచించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి ఆదేశాల మేరకు ఎన్జీవోస్ ఆర్గనైజేషన్, సెక్స్ వర్కర్స్‌తో లీగల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని గురువారం సిద్దిపేట కోర్టు సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అనేక విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో మేహ్వార్, వసంత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఇరుకోడు విద్యార్థులు

సిద్దిపేట, నవంబర్ 28: రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలకు సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్ తెలిపారు. గురువారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబురాల్లో తమ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.

కేసీఆర్ దీక్షా ఫలితమే నేటి తెలంగాణ

బీఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్

టేక్మాల్, నవంబర్ 28: తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల పిలుపు మేరకు ఈనెల 29న కేసీఆర్ స్ఫూర్తితో దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ తెలిపారు.

గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి

శివ్వంపేట, నవంబర్ 28: ప్రతి ఏడాది నవంబర్ 29న జరుపుకొనే దీక్షా దివస్‌కు శివ్వంపేట మండలం నుంచి గులాబీ దళం భారీ సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్ అన్నారు.

మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా విజయలక్ష్మి

రామాయంపేట, నవంబర్ 28: తెలంగాణ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా విజయలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు అన్నిరకాలుగా సదుపాయాలు కల్పిస్తామన్నారు.

మెదక్ సబ్ జైల్ సందర్శన



మెదక్ అర్బన్, నవంబర్ 28: మెదక్ సబ్ జైల్‌ను సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ గురువారం తనిఖీ చేశారు. వంటశాల, ఆహారం గురించి అధికారితో అడిగి తెలుసుకున్నారు. ఆయనతో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రామశర్మ తదితరులు ఉన్నారు.

కనులపండువగా స్వామివారి కల్యాణం

నిజాంపేట, నవంబర్ 28: చల్మెడ తిరుమలనాథ స్వామి ఆలయంలో దాతలు తిర్మల్‌రావు, మురళీమోహన్, వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం గురువారం కనుల పండువగా జరిగింది.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నిజాంపేట, నవంబర్ 28: రాంపూర్ గ్రామానికి చెందిన పొన్నబోయిన రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు గౌస్‌తో మృతుడి అంత్యక్రియలకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

తూప్రాన్, నవంబర్ 28: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని ఆబోతుపల్లి (2వ వార్డు) శివారులోని హల్దీవాగు చెక్ డ్యాంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఆ వార్డు ఆఫీసర్ భాస్కర్ పోలీసులకుసమాచారం అందించారు. వెంటనే అక్కడికి వెళ్లి చూడగా సుమారు 25 నుంచి 30 ఏండ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహం నీటిలో తేలుతూ కనిపించింది. మెడ చుట్టూ కాషాయం, నీలి రంగు శాలువా, ఎరుపు రంగు నైలాన్ తాడు చుట్టి ఉందిరు. అతడి చెవులు, పురుషాంగం, చేతివేళ్లను చేపలు కొరికినట్లుగా కనిపించిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేజీబీవీ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

చిట్కుల్ కేజీబీవీ ఎదుట నిరసన చేస్తున్న ఉద్యోగులు

చిలిపిచెడ్, నవంబర్ 28: కేజీబీవీలో పని చేస్తున్న వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని చిట్కుల్ కస్తుర్బా గాంధీ (గిరిజన) బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు గురువారం నిరసన వ్యక్తంచేశారు. టీఎస్ యూటీఎఫ్ సభ్యురాలు మధులత మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఏడాదిలో 27 సెలవులు, ఉద్యోగ బీమా కల్పించి న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

వెల్దుర్తి, నవంబర్ 28: మాసాయిపేట మండలంలోని స్టేషన్ మాసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, స్టేషనరీని హెచ్ఎం ఝాన్సీ, బీఆర్ఎస్ నాయకుడు స్టేషన్ శ్రీనులతో కలిసి సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ గురువారం పంపిణీ చేశారు.

నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు